క్లుప్తంగా

నూతన కమిటీ ఎన్నిక

భువనగిరిటౌన్ : పట్టణంలోని ఓ ఫక్షన్ హాల్‌లో గురువారం పద్మశాలీ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షుడిగా ఎర్రగుంట వెంకటేశం , ఉపాధ్యక్షులుగా గుర్రం శ్రీను , కైరంకొండ వెంకటేశం , ప్రధాన కార్యదర్శి చిందం కృష్ణ ఎన్నికయ్యారు. అనంతరం భువనగిరి పట్టణ పద్మశాలీ సంఘం ప్రమాణ స్వీకారమహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత పద్మశాలీ సంఘం అధ్యక్షుడు మచ్చ ప్రభాకర్ రావు, జిల్లా అధ్యక్షుడు చిక్క వెంకటేశ్వర్లు, చిక్క నరసింహ , చిక్క దేవదాస్ , సామల భాస్కర్ , శ్రవణ్, శ్రీశైలం , బాబురావు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు వినతి

ఆలేరురూరల్ : మున్సిపాలిటీ పరిధిలో కోతులు, కుక్కల బెడదను అరికట్టాలని కోరుతూ బీజేపీ నాయకుడు బందెల సుభాష్ ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కమిషనర్ చక్రపాణి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసినవారిలో సుంకరి సృజన్, వడ్డెమాన్ నరేందర్, గుంటిపల్లి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానం ప్రారంభం

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీ సత్యదేవ సహిత అయ్యప్పస్వామి దేవాలయంలో నిత్యాన్నదాన కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు కామిశెట్టి భాస్కర్, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, మురళి, తూర్పాటి శంకర్, చింతల సాయిలు, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, సుక్క సుదర్శన్, మల్లేషం, పోలుదాసు నాగేష్, రాజేందర్‌రెడ్డి, యాదగిరి ఉన్నారు.

బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

ఆలేరురూరల్: బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ దీపిక అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో ఆమె మాట్లాడుతూ రెండు రోజులుగా రాజపేట మండలంలోని సోమారం, ఆలేరు మండలంలోని గొలనుకొండ గ్రామాల్లో బెల్టు షాపులపై దాడులు నిర్వహించి 6.61 లీటర్ల మద్యాన్ని, ఒక ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేశామన్నారు. సమావేశంలో ఎక్సైజ్ ఎస్సైలు వి.నందిని, సి.మల్లేషం, సిబ్బంది శివకుమార్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఇద్దరిపై కేసు నమోదు

భువనగిరి క్రైం : అక్రమంగా మద్యాన్ని తరలిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ బి. నాగిరెడ్డి గురువారం స్థానిక విలేకరులకు తెలిపారు. ఇద్దరి నుంచి 28.65 లీటర్ల మద్యం, మారుతి షిఫ్ట్ డిజైర్ కారును సీజ్ చేసినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అక్రమంగా మద్యాన్ని తరలించిన, అమ్మిన శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కొనుగోలు కేంద్రం పరిశీలన

మోటకొండూర్: మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఏఓ సుబ్బూరి సుజాత పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ఎరువులు, విత్తనాల దుకాణాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఏఈఓ దేవరకొండ శ్రీవాణి, నర్సింహ పాల్గొన్నారు.

బీజేపీలో చేరిన కాంగ్రెస్ నాయకులు

చౌటుప్పల్ : మండల పరిధిలోని ధర్మోజిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ జిల్లా నాయకుడు కొంతం భాస్కర్‌రెడ్డి తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు గురువారం బీజేపీ అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు దోనూరి వీరారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం ఉన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

భువనగిరి : పట్టణంలోని 6,7వ వార్డులకు చెందిన పలువురు నాయకులు గురువారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం పట్టణంలో ప్రధాన రహదారి మార్గంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్, రైతు సమన్వయ సమితి జిల్లా కన్వీనర్ కొల్పుల అమరేందర్, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, ఏవీ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని బోగారం గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు గురువారం సర్పంచ్ అంతటి పద్మారమేష్ ఆధ్వర్యంలో నకిరేకల్ బీఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో నేరటి సురేష్, కృష్ణ, గోపాల్, శ్రీనివాస్, నాగేష్, మధు, మహేష్, ముఖేష్, శివప్రసాద్, శ్యామల శ్రీకాంత్, పరశురాములు పాల్గొన్నారు.

పద్మశాలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలిగా ఉషారాణి

మోత్కూరు : మున్సిపల్ కేంద్రానికి చెందిన రేగోటి ఉషారాణిని పద్మశాలీ సంఘం మహిళా విభాగం జిల్లా ఉపాధ్యక్షురాలిగా నియమిస్తూ గురువారం ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చిక్కా వెంకటేశ్వర్లు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆమెను సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పద్మశాలీ సంఘం బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్ఎస్ పాలనలోనే సంక్షేమ పథకాలు

- ఆలేరు బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి



తుర్కపల్లి : ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత

తుర్కపల్లి: బీఆర్ఎస్ పాలనలోనే ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆలేరు బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని బీల్యాతండా, బద్దూతండా, ధర్మారం, రామోజీనాయక్ తండా, జగ్యాతండా, కర్షలగడ్డతండా, మర్రికుంట తండా, దేవోజీనాయక్ తండా, గోగులగుట్ట తండా, మోతీరాంతండా, బాబ్లానాయక్ తండా, చొక్లతండాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో తండాలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. సీఎం కేసీఆర్ తండాలను గ్రామపంచాయతీలుగా మార్చి తండాలను అభివృద్ధిబాటలో నడిపిస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్‌నాయక్, జెడ్పీ వైస్ చైర్మన్ బీకూనాయక్, మండల అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు తేజస్వీనిఖిల్, పీఏసీఎస్ చైర్మన్ నర్సింహ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్రీశైలం, మోతీరాం, వెంకటేశం, సర్పంచ్‌లు శాగర్ల వాణీపరమేశ్, ఆంజనేయులు, సత్యనారాయణ, సురేశ్‌నాయక్, జ్యోతిభాస్కర్‌నాయక్, సరితరామోజీనాయక్, శారదశంకర్ నాయక్, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, రాజయ్య, కరుణాకర్‌రెడ్డి, హరినాయక్, సీతరాజు, శ్రీకాంత్, భాస్కర్‌నాయక్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తే మూడు గంటల కరెంటే

యాదగిరిగుట్ట: కాంగ్రెస్‌కు ఓటేస్తే మూడు గంటల కరెంటే వస్తుందని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో గురువారం బొమ్మలరామారం మండలం రంగాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఠాకూర్ రాజేందర్‌సింగ్, యంజాల సాయికుమార్, ప్రవీణ్, మర్రూరి రవి, మైలారం నర్సింగరావు, తాళ్ల మహేందర్‌రెడ్డి, మల్యాలకు చెందిన కన్యాల సత్యనారాయణ, కొలనుపాక నర్సింగరావు, తాల్ల శ్రీనివాస్, కొన్యాల తిరుమల్, కొలనుపాక హన్మంత్, జిల్లా కిరణ్‌కుమార్, యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని యాదగిరిపల్లికి చెందిన గౌటి సత్యనారాయణ, గౌటి నవీన్, సంజీవ, జయరాములు, గణేష్, ఆలేరు మండలం కొలనుపాకకు చెందిన మోతే మైసయ్య, వానరాసి నర్సయ్య, కావటి ఉప్పలయ్యలతో పాటు పలువురు బీఆర్ఎస్‌లో చేరారు.



తుర్కపల్లి : గిరిజన మహిళలతో కలిసి నృత్యం చేస్తున్న గొంగిడి సునీత

గుండాల : ఆలేరు బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండలంలోని మాసాన్‌పల్లి గ్రామంలో గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మహేందర్‌రెడ్డి, నాయకులు ఎం.రామకృష్ణారెడ్డి, వేణుగోపాల్, సర్పంచ్ దార సైదులు, ఎండీ.ఖలీల్, ఎలిపెద్ది వెంకట్‌రెడ్డి, పంగ జనార్దన్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి, మద్దుల బాల్‌రెడ్డి, రాజు, మమత పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

రాజాపేట : బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ మండల అమహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, యువజన విభాగం అధ్యక్షుడు పల్లె సంతోష్ గౌడ్ అన్నారు. గురువారం మండలంలోని కొత్తజాల, రఘునాథపురం, రాజాపేట గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సట్టు తిరుమలేష్, నీరటి బాలనర్సయ్య, వీరేషం తదితరులు పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట : పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న గొంగిడి మహేందర్‌రెడ్డి

ఆదరించి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా



వలిగొండ : ఓటర్లతో మాట్లాడుతున్న గూడూరు నారాయణ రెడ్డి



మాట్లాడుతున్న గూడూరు నారాయణ రెడ్డి

- భువనగిరి బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డి

వలిగొండ : భువనగిరి నియోజక వర్గ ప్రజలంతా ఆదరించి గెలిపిస్తే నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని భువనగిరి బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని సుంకిశాల, వెల్వర్తి, కెర్చుపెల్లి, పులిగిల్ల, కాంచినపల్లి, పహిల్వాన్ పురం, రెడ్లరేపాక, దాసిరెడ్డిగూడెం, టేకులసోమారం, లింగరాజుపల్లి, నాతాళ్లగూడెం, మాందాపురం, ఏదుళ్లగూడెం, పొద్దటూరు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదని విమర్శించారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే వలిగొండ మండలాన్ని హెచ్‌ఎమ్‌డీఏ పరిధిలోకి తెస్తానన్నారు. మండల కేంద్రంలో స్వంత నిధులతో డిగ్రీ కళాశాల నిర్మిస్తానన్నారు. మూసి నది ప్రక్షాళన చేపడతానన్నారు. ఐటీ కారిడార్ ఏర్పాటు చేసి ఈ ప్రాంత యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానన్నారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో పనుమటి జగన్‌మోహన్ రెడ్డి, చందా మహేందర్, నాగెల్లి సుధాకర్, మహీముద్దీన్, నరోత్తం రెడ్డి, చిక్క కృష్ణ, వెలిమినేటి వెంకటేశం, వట్టిపెల్లి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సైన్స్ ఫేర్‌కు విద్యార్థుల ఎంపిక

తుర్కపల్లి : భువనగిరిలోని వెన్నెల కాలేజ్‌లో జరిగిన జిల్లా స్థా యి నేషనల్ చిల్డ్రన్ సైన్స్ కాంగ్రెస్ ఫేర్‌లో పోటీలో పాల్గొన్న తుర్కపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థినులు గౌతమి (టీంలీడర్) నజియ ఖాతూన్, రిత్విక, వైష్ణవి, జ్యోతి ఉత్తమ ప్రతిభ కనబరించి రాష్ట్రస్థాయి సైన్స్ ఫేర్‌కు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ తెలిపారు. విద్యార్థులకు గైడ్ చేసిన టీచర్‌ను జరీనా భాను బేగం, విద్యార్థులను గురువారం అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాలతి, స్వరూపరాణి, బాలమణి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు

భువనగిరి : నియోజకవర్గం నుంచి బరిలో నిలిచిన అభ్యర్థులకు రిటర్నింగ్ అధికారి గుర్తులు కేటాయించారు. కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి (కాంగ్రెస్) హస్తం, గూడూరు నారాయణరెడ్డి (బీజేపీ) కమలం పువ్వు, కొండమడుగు నర్సింహ (సీపీఎం) సుత్తి కొడవలి నక్షత్రం, పైళ్ల శేఖర్‌రెడ్డి (బీఆర్ఎస్) కారు, గాడిపల్లి పరమేశ్వర్ (ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్) సింహం, తోట శ్రీనివాస్ (యుగతులసి) రోడ్ రోలర్, పత్తి నరేష్ (ఆలిడియా హిందూస్థాన్ కాంగ్రెస్)ఆపిల్, నల్ల నరేందర్ (ధర్మ సమాజ్) బ్యాటరీ టార్చ్, నీల నర్సింహ (ఆధార్ పార్టీ) చపాతి రోలర్, పల్లెర్ల మైసయ్య (భారతీయ స్వదేశీ కాంగ్రెస్) ఫ్లూట్, పూస శ్రీనివాస్ (తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణ సమితి) అగ్గిపెట్టె, బీరం సతీష్ కుమార్ (దళిత బహుజన్ పార్టీ)గ్లాస్ టంబ్లర్, ముఖేష్ రేణుకుంట్ల (ప్రజా ఏక్తా పార్టీ) ప్రెషర్ కుక్కర్, అతహార్ మహమ్మద్ (ఇండిపెండెంట్) గ్యాస్ సిలండర్, ఆవుశెట్టి పాండు (ఇండిపెండెంట్) గన్నా కిసాన్, గుండాల లక్ష్మీనారాయణగౌడ్ (ఇండిపెండెంట్) ఎయిర్ కండీషనర్, గుండు సంజీవులు (ఇండిపెండెంట్) డొల్లి, గొర్ల అంజనేయులు (ఇండిపెండెంట్) బీరువా, రావి సందీప్‌రెడ్డి (ఇండిపెండెంట్) కెమెరా గుర్తులు కేటాయించారు.

యాదగిరిగుట్ట : ఆలేరు నియోజకవర్గ నుంచి బరిలో నిలిచిన అభ్యర్థులకు రిటర్నింగ్ అధికారి గుర్తులు కేటాయించారు. 31 మంది నామినేషన్లు వేయగా స్క్రూట్నీలో 9 తిరస్కరణకు గురయ్యాయి. ఒకరు ఉపసంహరించుకున్నారు. 21 మంది బరిలో మిగలగా వారికి గుర్తులు కేటాయించారు.

అభ్యర్థుల గుర్తులు ఇవే..

బీర్ల అయిలయ్య (కాంగ్రెస్) హస్తం, గొంగిడి సునీత (బీఆర్ఎస్) కారు, పడాల శ్రీనివాస్ (బీజేపీ) కమలం పువ్వు, కందాడి మణిపాల్‌రెడ్డి (రిపబ్లికన్ పార్టీ) మైక్, గడ్డమీది శ్రావణి (అలియన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫామ్స్) చపాతీ రోలరు, పెంట రమేశ్ (బహుజన్ ముక్తి పార్టీ) కెమెరా, పోలేపల్లి ప్రహాద్ (తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణ సమితి) క్రేన్, బుగ్గ శ్రీకాంగ్ (విద్యార్థుల రాజకీయ పార్టీ) బ్యాట్, రాసాల వినోద్‌కుమార్ (ధర్మ సమాజ్ పార్టీ) బ్యాటరీ టార్చ్, శిఖ శ్రీనివాస్ (యుగ తులసీ) రోడ్ రోలరు, నుచ్చు శివకుమార్ (ఇండియన్ ప్రజా కాంగ్రెస్) వజ్రం, కొలిపాక బాలరాజు(ఇండిపెండెంట్) ఎయిర్ కండీషనర్, గుజ్జుల రాంచంద్రారెడ్డి (ఇండిపెండెంట్) గన్నా కిసాన్, గున్న శ్రీదేవి (ఇండిపెండెంట్) బీరువా, జాలిగం శ్రీకాంత్ (ఇండిపెండెంట్) కత్తెర, ధీరావత్ గోపినాయక్ (ఇండిపెండెంట్) ఆపిల్, పాలడుగు ఉపేంద్ర (ఇండిపెండెంట్) టెలివిజన్, భూక్యా గణేష్ (ఇండిపెండెంట్) డొల్లి, మొరిగాడి కృష్ణ (ఇండిపెండెంట్) విజిల్, వైల శ్రీనివాస్‌రెడ్డి (ఇండిపెండెంట్) గ్యాస్ స్టవ్, సుంచు దేవయ్య (ఇండిపెండెంట్) ఉంగరం గుర్తులు కేటాయించారు.

కాంగ్రెస్ మాయ మాటలు నమ్మొద్దు

- బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి



బీబీనగర్ : ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న పైళ్ల శేఖర్ రెడ్డి



భూదాన్‌పోచంపల్లి : పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానిస్తున్న పైళ్ల శేఖర్ రెడ్డి

బీబీనగర్: కాంగ్రెస్ నాయకుల మాయ మాటలు నమ్మొద్దని బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని రాయరావుపేట, జమీలాపేట, నెమురగొముల, జియాపల్లి, జియాపల్లితండాల్లో గురువారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో ప్రజల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాకే కేసీఆర్ పాలనలో ప్రజలు ఆర్థికంగా ఎదిగారన్నారు. ప్రతి పక్షాలు చెప్పే మాయ మాటలను పట్టించుకుంటే ఆగమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని జాగ్రత్తగా ఉండాలన్నారు. గత పదేళ్లలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలన్నారు. నియోజకవర్గంలోని పార్టీలకతీతంగా అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని ఎక్కడ అవినీతికి తావు ఇవ్వకుండా ప్రజా శ్రేయస్సుకు కృషి చేశానన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సుధాకర్‌గౌడ్, జెడ్పీటీసీ ప్రణీతాపింగళ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గాదె కవితానరేంధర్‌రెడ్డి, పిట్టల శ్యామల, శ్రీనివాస్, సుదర్శన్ రెడ్డి, ప్రభాకర్, దేవేందర్‌రెడ్డి, బాల్‌రాజు, రమేష్, పాండురంగం, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలంతా కలిసికట్టుగా పనిచేయాలి

భూదాన్‌పోచంపల్లి : బీఆర్ఎస్ కార్యకర్తలంతా కలిసికట్టుగా పనిచేయాలని బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని వంకమామిడి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యురాలు బొడిగె జంగమ్మమల్లేశ్, నాయకులు గోరకంటి దశరథ, రామచంద్రం, పాలెం వెంకటేశం, సత్తయ్య, సుగుణమ్మ, లింగస్వామి, అశోక్, యాదగిరి రాములుతో పాటు పలువురు నాయకులు గురువారం పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అదేవిధంగా పోచంపల్లిలో నిర్వహించిన రెడ్డి సంఘం ఆత్మీయ సమ్మేళనంలో రెడ్డి సంఘం నాయకులు ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్ రెడ్డి, జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఆయా కార్యక్రమాల్లో పీఏసీఎస్ చైర్మన్ భూపాల్‌రెడ్డి, పాటి సుధాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు గుండు మధు, సామల మల్లారెడ్డి, అఖిలబలరాం, రెడ్డి సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, ఏనుగు కిషన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, బాల్‌రెడ్డి, సంజీవరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచుల, ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షుడు సామ రవీందర్‌రెడ్డి, బత్తుల మాధవిశ్రీశైలంగౌడ్, బొడిగె మల్లయ్య, లింగస్వామి పాల్గొన్నారు.

వలిగొండ : బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన సతీమణి పైళ్ల వనిత అన్నారు. గురువారం మండలంలోని సుంకిశాల, టేకులసోమారం, కెర్చుపెల్లి మొగిలిపాక, వలిగొండ గ్రామాల్లో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో తుమ్మ వెంకట్ రెడ్డి, పనుమటి మమతా నరేందర్ రెడ్డి, కిరణ్ రెడ్డి, సత్యనారాయణ, మొగిలిపాక్ రమేష్, నర్సింహ, భిక్షపతి, స్వామి, భిక్షపతి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

భువనగిరి : ఐఎన్‌టీయూసీ హిందూస్థాన్ శానటరీ వేర్ అధ్యక్షుడు ఎండీ చాంద్‌ఖాన్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా కన్వీనర్ కోల్పుల అమరేందర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు ప్రజలే గుణపాఠం చెప్పాలి



భూదాన్‌పోచంపల్లి : ఓటు అభ్యర్థిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్ రెడ్డి



వలిగొండ : కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న అనిల్ కుమార్ రెడ్డి

- కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయని బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని పలు వార్డుల్లో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆరు గ్యారంటీ స్కీంలను ఓటర్లకు వివరిస్తూ చేయ్యి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలిపిసే ప్రజాసేవకుడిగా పనిచేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఇందిరమ్మ ఇళ్లు, పేదలకు భూ పంపిణీ, రేషన్‌కార్డులు, రైతులకు ఉచిత విద్యుత్ అమలు చేశామన్నారు. స్థానిక ఎమ్మెల్యే మూసీ ప్రక్షాళన, మూసీ బ్రిడ్జి నిర్మాణాలు, పోచంపల్లిని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడంలో విఫలమయ్యారన్నారు. ప్రజలంతా మార్పు కోరుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. చేయ్యి గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. అనంతరం పట్టణ కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ చేనేత సెల్ అసెంబ్లీ కన్వీనర్ అంకం పాండు, చేనేత నాయకులు గుండు శ్రీరాములు, గంజి అంజయ్య, గుండు పరమేశ, దేశ్‌ముఖి మాజీ ఎంపీటీసీ దాసర్ల జంగయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు జక్కుల శంకర్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన వార్డుసభ్యుడు కర్రోళ్ల బాలమల్లేశ్, జోగు నర్సింహ, పోతుల అంజనేయులు, ప్రశాంత్, సాయికిరణ్, నవీన్, బ్రహ్మచారి లింగస్వామి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాక మల్లేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, మర్రి నర్సింహరెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు సామ మధుసూదన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, సామ మోహన్‌రెడ్డి, భారత వాసుదేవ్, భూపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు బోగ భానుమతివిష్ణు, మోటె రజితరాజు తదితరులు పాల్గొన్నారు.

కుంభం అనిల్‌కుమార్ రెడ్డి గెలుపునకు కృషి చేయాలి

భువనగిరిటౌన్ : కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన కూతురు కీర్తి రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని 28 వార్డులో కాంగ్రెస్ వార్డు కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం వివిధ వార్డుల్లో ప్రచార కార్యక్రమం నిర్వహించి కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీంలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కైరంకొండ వెంకటేశం, పట్టణ శాఖ అధ్యక్షుడు కూర వెంకటేష్, నాయకులు పోత్నక్ సన్నీ, కైరంకొండ రాజు, ఎండీ సిరాజ్, వరుణ్, కిరణ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : కాంగ్రెస్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కుంభం అనిల్ కుమార్ రెడ్డి కుమారుడు కుంభం శ్రీరామ్‌రెడ్డి గురువారం పట్టణంలోని పలు వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కూర వెంకటేష్, యాట నాగరాజు, గుర్రాల శ్రీనివాస్, హీరేకార్ రమేష్, ఇమ్రాన్, దొనకొండ వనిత పాల్గొన్నారు. 33వ వార్డులో మురళీకృష్ణదేవాలయంలో కుంభం గెలవాలని కోరుతూ పలువురు నాయకులు పూజలు చేశారు. కార్యక్రమంలో వాసం జీవన్, పెంట ప్రవీన్, కార్తీక్ పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : మండలంలోని బండసోమారం గ్రామంలో సర్పంచ్ నానం పద్మ ఆధ్వర్యంలో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేయ్యి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి నానం కృష్ణగౌడ్, సురుపంగ ఐలయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు మజ్జిగ కుమార్, నల్లమాస నరేష్, రావి నర్సింహ రెడ్డి, ఎర్రం నర్సయ్య, గౌరయ్య, శివరాజ్ గౌడ్, జంగయ్య, సురుపంగ పాపయ్య, నర్సింహ, కిష్టయ్య పాల్గొన్నారు.

డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే సుస్థిర పాలన



రాజాపేట : ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ అభ్యర్థి పడాల శ్రీనివాస్




ఓటర్లతో మాట్లాడుతున్న పడాల శ్రీనివాస్


- ఆలేరు బీజేపీ అభ్యర్థి పడాల శ్రీనివాస్

రాజాపేట : డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే సుస్థిర పాలన సాధ్యమవుతుందని ఆలేరు బీజేపీ అభ్యర్థి పడాల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని నెమిల, రాజాపేట, నర్సాపురం, రేణికుంట, బేగంపేట, చల్లూరు, బసంతపురం గ్రామాల్లో గురువారం మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీని గెలిపిస్తే అందరికీ అవసమయ్యే విద్య, వైద్యం ఉచితంగా అందిస్తామన్నారు. ఇళ్లు లేని నిరుపేదలకు ఉచితంగా ఇళ్లు అందిస్తామన్నారు. రాష్ట్రంలో 50శాతం ఉన్న బీసీలకు ముఖ్యమంత్రి పదవి కట్టబెడతారన్నారు. తెలంగాణ ఏర్పాటుతో నీళ్లు, నియామకాలు అని చెప్పిన బీఆర్ఎస్ ప్రభుత్వ మాటలకు ఉద్యమకారులు, నిరుద్యోగులు మోసపోయి గోస పడుతున్నారన్నారు. కాళేశ్వరం పేరుతో రూ.130 కోట్ల ఖర్చు చేసి రూ.40కోట్లు కమీషన్ల పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం నొక్కేశారన్నారు. గత పాలకులు నియోజకర్గానికి సాగునీరు అదించడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. కళాశాలల వ్యవస్థాపకుడిగా ఎంతో మంది విద్యార్థులకు ఉచితంగా విద్యనందించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దానన్నారు. ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటువేసి తనకు ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఆలేరును అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వందశాతం పోలింగ్ నమోదయ్యేలా చూడాలి



వలిగొండ : బీఎల్‌ఓలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు



భూదాన్‌పోచంపల్లి : మాట్లాడుతున్న అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిణి వీరాభాయి

ఆలేరురూరల్ : వందశాతం పోలింగ్ నమోదయ్యేలా చూడాలని తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బీఎల్‌ఓలకు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. 21వ తేదీ వరకు ప్రతి ఓటరుకు ఓటరు స్లీప్పులు అందజేయాలన్నారు. కార్యక్రమలో ఎంపీడీఓ జ్ఞాన ప్రకాష్, ఎంపీఓ ఎండీ సలీం పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం ఓ టరు స్లిప్పుల పంపిణీపై బీఎల్‌ఓలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీఓ గీతారెడ్డి, ఎంపీఓ కేథారీశ్వర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : ఓటర్లలందరికీ పోలింగ్‌స్లిప్‌లను ఈ నెల 21లోపు పంపిణీ చేయాలని అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి వీరాభాయి అన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల అధికారులు, బీఎల్‌ఓలతో ఓటర్ల స్లిప్‌ల పంపిణీపై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బాలశంకర్, సైదిరెడ్డి, ఆర్ఐ వెంకట్‌రెడ్డి, సెక్టోరియల్ అధికారులు, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

గుండాల : ఓటరు స్లిప్పుల పంపిణీ పకడ్బందీగా చేపట్టాలని ఎంపీడీఓ జి.శ్రీనివాసులు అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో సెక్టార్ పంచాయతీ కార్యదర్శుల బీఎల్‌ఓలకు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ జల కుమారి, తదితరులు పాల్గొన్నారు.

మండల పూజలు ప్రారంభం

భువనగిరి : పట్టణంలోని హరిహరపుత్ర అయ్యప్పస్వామి దేవాలయంలో గురువారం మండల మహా పూజలు ప్రారంభమయ్యాయి. ఉదయం గణపతి హోమం, నవాభిషేకాలు, వస్త్ర అలంకరణ, పుష్పాలంకరణ, గోపూజ, ధ్వజారోహణ పూజ, మహాసుదర్శన హోమం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ చంద్రమౌళి గురుస్వామి, వెంకటేశ్వరశర్మ, నరేందర్ శర్మ, ఆలయ కమిటీ అధ్యక్షుడు నూనె వెంకటేశ్వర్లు ,ప్రధాన కార్యదర్శి సత్యం, కోశాధికారి శ్యాంసుందర్ ఘతాని, మాజీ చైర్మన్ అయిత రాములు, ప్రభాకర్, వినోద్, శ్రీధర్, రాములు, ఉపేష్‌చారి తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో ఉంటా.. ఆదరించి గెలిపించండి

భువనగిరి రూరల్ : ఆదరించి గెలిపిస్తే నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భువనగిరి సీపీఎం అభ్యర్థి కొండమడుగు నరసింహ అన్నారు. మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్వాపురం రిజర్వాయర్లో భూములు కోల్పోతున్న నిర్వాసితుల సమస్యలపై సీపీఎం ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. తనకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దాసరి పాండు, మండల కార్యదర్శి వర్గ సభ్యుడు కొండా అశోక్, అన్నం పట్ల కృష్ణ, పల్లెర్ల అంజయ్య, మోటే ఎల్లయ్య, సిల్వేరు ఎల్లయ్య, యాదగిరి, కుకుంట్ల కృష్ణ, నరాల చంద్రయ్య, వెంకటేష్, ముత్యాలు, బాల నరసింహ, కవిత, ఉపేందర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు అండగా నిలవాలి

వలిగొండ : కల్లు దుకాణాలను మూసేయించి కాంగ్రెస్కు గీత కార్మికులు బుద్ధి చెప్పాలంటే ఈ ఎన్నికలో బీఆర్ఎస్‌కు అండగా నిలవాలని జాతీయ జై గౌడ అధ్యక్షుడు వట్టికోట రామారావు గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మూతపడిన కల్లు దుకాణాలను తెరిపించి గీత కార్మికులకు అండగా ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మొగుళ్ల శ్రీనివాస్, పల్సం రమేష్ చెరుకు శివయ్య, కాటేపల్లి వెంకులు, పబ్బు నర్సింహ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన ధర్మారం సర్పంచ్ మంగ్యానాయక్

తుర్కపల్లి: మండలంలోని ధర్మారం గ్రామ సర్పంచ్ మాలోత్ మంగ్యానాయక్ బీఆర్ఎస్‌ను వీడి గురువారం కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్య, డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సర్పంచ్‌తో పాటు నలుగరు వార్డు సభ్యులు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శంకర్‌నాయక్, నర్సింహులు, భాస్కర్‌నాయక్, భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్‌యాదవ్, మోహన్‌బాబునాయక్ తదితరులు పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని బ్రాహ్మణపల్లి, వంగాల గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి గురువారం ఆలేరు కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్య, జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో భిక్షం, సంపతి, రాజిరెడ్డి, నర్సింహ చారి, సత్తయ్య, యాదగిరి, అంజయ్య, కుమారస్వామి పాల్గొన్నారు.